


# మనం

తూర్పు పశ్చిమ, కృష్ణ జిల్లాలు

బుధవారం 02- 04 - 2025

4 పేజీలు




## మావుళ్ళమ్మ అమ్మవారిని దర్శించుకున్న జిల్లా ప్రత్యేక అధికారి ఎ.సూర్యకుమారి, జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి



భీమవరం, ఏప్రిల్ 1,మనం బ్యూరో :మంగళవారం జిల్లా ప్రత్యేక అధికారి ఎ.సూర్యకుమారి జిల్లా పర్యటనకు వచ్చిన సందర్భంలో జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణితో కలసి భీమవరం శ్రీ మావుళ్ళమ్మ అమ్మవారి దేవస్థానాన్ని సందర్శించారు. తొలుత ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికి మంగళ వాయిద్యాలతో ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేయించి అంతరాలయానికి తోడుకొని వెళ్లారు. ప్రధాన అర్చకులు శ్రీనివాసరావు జిల్లా ప్రత్యేక అధికారి, జిల్లా కలెక్టర్ గోత్రనామాలతో ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థాన్ని అందజేశారు. అనంతరం ఆలయ ఆశీర్వచన మండపము నందు జిల్లా ప్రత్యేక అధికారి ఎ.సూర్య కుమారి, జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి లను ఆసీనులను చేసి వేద పండితులు మంత్రోచ్ఛారణల మధ్య ఆశీర్వచనాలు పలికి తీర్థప్రసాదాలను, అమ్మవారి చిత్రపటాన్ని అందజేశారు. తొలుత వీరు ఇరువురు విఘ్నేశ్వర స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంలో ఆలయ ప్రధాన అర్చకులు శ్రీనివాసరావు, వేద పండితులు, దేవాలయం సిబ్బంది నల్లా లోకనాదం, దేవాలయం ఇన్స్పెక్టర్ యు.రామకృష్ణ, తదితరులు ఉన్నారు.

## పాలకొల్లు ప్రెస్ క్లబ్ నూతన భవనానికి అన్ని విధాలా పూర్తి సహకారంతోపాటు ఎంపీ నిధులు రూ పది లక్షలు మంజూరుకు కృషి చేస్తా

### మంత్రి రామానాయుడు



పాలకొల్లు, ఏప్రిల్ 1,మనం ప్రతినిధి :పాలకొల్లులో ప్రెస్ క్లబ్ ప్రాంగణంలో రూ 25 లక్షలతో తలపెట్టిన నూతన అదనపు భవన నిర్మాణ పనులను మంత్రి రామానాయుడు సందర్శించారు. ముందుగా ఆయనకు ప్రెస్ క్లబ్ తరఫున ఘన స్వాగతం పలికారు. మంత్రి రామానాయుడు ను శాలువా కప్పి సత్కరించడంతోపాటు పండ్లు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా మంత్రి రామానాయుడు మాట్లాడుతూ పాత్రికేయుల ఆప్తునిగా, మిత్రునిగా, మీలో ఒకరిగా నూతన భవన నిర్మాణానికి అన్ని విధాల పూర్తి సహకారం అందిస్తానన్నారు. ఎంపీ నిధులు రూ .10 లక్షలు మంజూరుకు కృషి చేస్తానని, ప్రభుత్వ పరమైన నిధులు రాకపోతే తానే సొంతంగా ఇస్తానని మంత్రి రామానాయుడు తెలిపారు. ప్రెస్ క్లబ్ అభివృద్ధితోపాటు పాత్రికేయులకు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నందుకు ప్రెస్ క్లబ్ ను అభినందించారు. నూతన భవన నిర్మాణానికి సీనియర్ జర్నలిస్టు, ఏపీడబ్ల్యూజే జిల్లా ఉపాధ్యక్షుడు గుమ్మలూరి భాస్కరరావు రూ.10,116 లను మంత్రి చేతుల మీదగా ప్రెస్ క్లబ్ కు అందజేశారు. ఈ సందర్భంగా భాస్కర్ రావును మంత్రితోపాటు ప్రెస్ క్లబ్ అభినందించింది. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షులు విన్నకోట వెంకటరమణ, ప్రధాన కార్యదర్శి ఎం.ఎన్.వి సాంబశివరావు, కోశాధికారి తోట రాంబాబు, ఏపీయూడబ్ల్యూజే జిల్లా కోశాధికారి ముత్యాల శ్రీనివాస్ , జిల్లా చిన్న పత్రికల అధ్యక్షుడు కాగిత సూర్యనారాయణ, సీనియర్ పాత్రికేయులు పిటి వెంకటేశ్వరరావు, కాపిశెట్టి గోపాలరావు, బుద్దిగ గోపి, మండేల అప్పలరాజు, కూనపురెడ్డి చిన్ని, సరగం సత్యనారాయణ, వానపల్లి భాను ప్రసాద్, మానాపురం సత్యనారాయణ, గోపరాజు గోపి, అడ్డాల నరేష్, తాళ్ల రాఘవ,దోస శాంతారాం, శీలబోయిన జయ రామకృష్ణ, తమ్మినీడి మురళీకృష్ణ, పడాల గోపికృష్ణ, సవరపు ఏడుకొండలు, కె.రాజగోపాల్ గుమ్మలూరి ఉదయ భాస్కర్, పప్పుల దుర్గేష్ తదితరులు పాల్గొన్నారు.

# కోటి మంది లబ్దిదారులు దాటే విధంగా రెండో విడత ధీపం-2 అమలు

### కోటి మంది లబ్దిదారులు దాటే విధంగా రెండో విడత ధీపం-2 అమలు

### అర్హులు అందరూ ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

రాష్ట్ర ఆహార %ు% పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్

విజయవాడ ఏప్రిల్ 01 మనం బ్యూరో కోటి మంది లబ్దిదారులు దాటే విదంగా రెండో విడత ధీపం-2 పథకాన్ని రాష్ట్రంలో నేటి నుండి ప్రారంభించడం జరిగిందని, అర్హులు అందరూ ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర ఆహార %ు% పౌర సరఫరాలు, వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ పిలుపునిచ్చారు. మంగళవారం రాష్ట్ర సచివాలయం నాల్గోబ్లాక్ ప్రచార విభాగంలో మంత్రి పాత్రికేయులతో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన సూపర్ సిక్స్ హామీల్లో భాగంగా ప్రప్రథమంగా నెరవేర్చిన హామీ ధీపం-2 అని, ఈ పథకాన్ని గత ఏడాది అక్టోబరు 31 న దీపావళి రోజు రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు ఇచ్ఛాపురంలో ప్రారంభించడం జరిగిందన్నారు. ఈ పథకాన్ని పెద్ద ఎత్తున 99.03 లక్షల మంది సద్వినియోగం చేసుకోవడం జరిగిందని, దాదాపు రూ.760 కోట్లు లబ్దిదారుల ఖాతాల్లోని నేరుగా జమచేయడం జరిగిందన్నారు. ఈ మూడు మాసాల కాలంలో అదనంగా రెండు లక్షల గ్యాస్ కనెక్షన్లు నమోదు అయినట్లు ఆయన తెలిపారు. రెండో విడత ధీపం-2 పథకాన్ని నేటి నుండి అమలు చేయడం జరుగుచున్నదని, ఇకెవైసి, అర్హత విషయంలో ఎటు వంటి సమస్యలు ఎదురైనా వాట్సాప్, ఆన్లైన్ ద్వారా వెంటనే వాటిని నివృత్తి పర్చుకునే వెసులు బాటు కల్పించడ జరిగిందన్నారు. సుప్రీకోర్టు మార్గదర్శకాల ప్రకారం ఇకెవైసి నమోదు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని, మొత్తం 4,24,59,028 మంది లబ్దిదారులకు గాను ఇప్పటి వరకూ 93 శాతం అంటే 3,85,74,194 మంది లబ్దిదారుల ఇకెవైసి పూర్తి చేయడం జరిగిందని, కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన




అవకాశం మేరకు మిగిలిన 3 శాతాన్ని కూడా ఈ మాసాంతాని కల్లా పూర్తి చేయడం జరుగుతుందని మంత్రి తెలిపారు. ఇకెవైసి నమోదు విషయంలో లబ్దిదారులకు ఎటు వంటి ఇబ్బందులు కలుగకుండా ఉండేందుకై గ్రామ, వార్డు సచివాలయాల్లోని మొబైల్ యాప్, ఇ-పోస్ మిషన్ ద్వారా ఇకెవైసి నమోదు చేసుకునే అవకాశాన్ని క్షేత్ర స్థాయిలోనే కల్పించడం జరిగిందన్నారు.

### మద్యాహ్న భోజన పథకం క్రింద నాణ్యమైన సన్న బియ్యం పంపిణీ

ఈ విద్యా సంవత్సరం నుండి మద్యాహ్న భోజన పథకం క్రింద నాణ్యమైన సన్న బియ్యాన్ని పంపిణీ చేయనున్నట్లు మంత్రి తెలిపారు. ఈ ఏడాది జూన్ నుండి 44,394 ప్రభుత్వ పాఠశాలలకు, 3,938 వసతి గృహాలకు నాణ్యమైన సన్నని బియ్యాన్ని ప్రత్యేక ప్యాకింగ్ తో నెల నెలా కొరియర్ ద్వారా పంపిణీ చేసే ఏర్పాట్లు చేస్తున్నామని, ఇందుకు ప్రత్యేకించి ఐదు గోదాములను కూడా ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

### రభీలో 10 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు లక్ష్యం

నేటి నుండి రభీ సీజన్ ప్రారంభం అయిందని, ఈ రభీలో దాదాపు 10 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేయాలనే లక్ష్యాన్ని నిర్ధేశించుకోవడం జరిగిందని మంత్రి తెలిపారు. కేంద్రం అంచనాల మేరకు రాష్ట్రంలో ఈ రభీలో దాదాపు 13.50 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని రాష్ట్రంలో పండించడం జరుగుతుందని, అందులో 10 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసేందుకు సిద్దం అవుతున్నామన్నారు. ఇందుకై 2,900 రైతు సహాయక కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని, ఆయా కేంద్రాల్లో దాదాపు 12 వేల మంది సిబ్బంది పనిచేస్తున్నట్లు మంత్రి తెలిపారు.అదే విధంగా ఖరీఫ్ లో 35,93,443 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేయడం జరిగిందని, ధాన్యం కొనుగోలు చేసిన 48 గంటల్లోనే సొమ్ము చెల్లిస్తామని మాట ఇచ్చి కేవలం 24 గంటల్లోనే రూ.8,279 కోట్లను రైతుల ఖాతాల్లోకి జమచేరుడం జరిగిందన్నారు. దేశంలోనే మొదటి సారిగా వాట్సాప్ ద్వారా ధాన్యం అమ్ముకునే అవకాశాన్ని కల్పించడం జరిగిందని, రైతులు తమ ఇష్టం వచ్చిన మిల్లులలోనే తమ ధాన్యాన్ని విక్రయించుకునే అవకాశాన్ని కల్పించడం జరిగిందన్నారు. దాదాపు 70 వేల మంది రైతులు ఈ వాట్సాప్ ద్వారా తమ వివరాలను పంపడం జరిగిందని, వారిలో దాదాపు 16 వేల మంది పూర్తి స్థాయిలో వాట్సాప్ ద్వారా తమ ఇష్టం వచ్చిన మిల్లుల్లో ధాన్యాన్ని విక్రయించుకోవడం జరిగిందన్నారు. జిపిఎస్ విదానాన్ని తీసుకురావడం జరిగిందని, గోతాలకు కూడా ఎటు వంటి లోటు లేకుండా తగు చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. అయితే ఇదే ఖరీఫ్ సీజన్ లో గత ప్రభుత్వ హయాంలో కేవలం 29 లక్షల మెట్రిక్ టన్ను ధాన్యాన్ని మాత్రమే కొనుగోలు చేసి, రూ.6,500 కోట్లను చెల్లించడం జరిగిందన్నారు. మొత్తం మీద గతంతో పోల్చుకుంటే తమ ప్రభుత్వం 20 శాతం ఎక్కువగా ధాన్యాన్ని కొనుగోలు చేయడం జరిగిందన్నారు. గత ప్రభుత్వం 4.95 లక్షల మంది రైతుల వద్ద ధాన్యం కొనుగోలు చేస్తే తమ ప్రభుత్వం నేటికి 5.60 లక్షల రైతుల వద్ద ధాన్యాన్ని కొనుగోలు చేయడం జరిగిందన్నారు. 2023 మరియు 2024 సంవత్సరాల్లో నెల్లూరు జిల్లాలో గత ప్రభుత్వం ఒక్క బస్తా ధాన్యాన్ని కూడా కొనుగోలు చేయలేదని, అయితే తమ ప్రభుత్వం నేటికి ఈ నెల్లూరు జిల్లాలో 75,410 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేయడం జరిగిందన్నారు. అదే విధంగా పల్నాడు జిల్లాలో గతంలో 60 మెట్రిక్ టన్నులు కొనుగోలు చేస్తే, ప్రస్తుతం తమ ప్రభుత్వం 14 వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేయడం జరిగిందన్నారు. గత ప్రభుత్వంతో పోల్చుకుంటే తమ ప్రభుత్వం కృష్ణా జిల్లాలో 23 శాతం, గుంటూరు జిల్లాలో 639 శాతం మరియు బాపట్ల జిల్లాలో 213 శాతం అదికంగా ధాన్యాన్ని కొనుగోలు చేయడం జరిగిందని మంత్రి తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ఇచ్చే కార్డులకు అదనంగా రాష్ట్ర ప్రభుత్వం జారీచేసిన రేషన్ కార్డుల స్థానంలో రైస్ కార్డులను రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు ఆమోదంతో త్వరలో పంపిణీ చేయనున్నట్లుమంత్రి తెలిపారు. క్యూఆర్ కోడింగ్ కూడా ఈ రైస్ కార్డులకు ఉంటుందన్నారు. అదే విధంగా పిడిఎస్ రైస్ అక్రమ రవాణా పై ఉక్కు పాధం మోపడం జరుగుతుందని, అందుకు బాద్యులైన వారిపై పిడి చట్టం ప్రకారం కఠినమైన చర్యలు తీసుకోవడమే కాకుండా వాహనాలను కూడా సీజ్ చేస్తామన్నారు. కేంద్ర ప్రభుత్వం బియ్యం ఎగుమతి నిబంధనలను సరళీకృతం చేయడం వల్ల తెలంగాణా ప్రభుత్వం కాకినాడ పోర్టు నుండి దాదాపు 1.50 లక్షల మెట్రిక్ టన్నుల బియ్యాన్ని ఎగుమతి చేయడం జరుగుతున్నదని మంత్రి తెలిపారు. రాష్ట్ర పౌర సరఫరాల శాఖ కమిషనర్ సౌరభ్ గౌర్ ఈ సమావేశంలో పాల్గొన్నారు.

# నిడదవోలు నియోజకవర్గం ను అభివృద్ధి పథంలో నడిపిస్తా

**తూర్పుగోదావరి జిల్లా పెరవల్లి మండలంలో ఏర్పాటు చేసిన పశువుల నీటి తొట్టె ప్రారంభోత్సవంలో పాల్గొన్న మంత్రి కందుల దుర్గేష్**

**నియోజకవర్గానికి కేవలం ఒకే ఒక నీటి తొట్టెకు ప్రతిపాదనలు పంపడం, కేటాయింపుపై పశుసంవర్ధక శాఖ అధికారులను నిలదీసిన మంత్రి దుర్గేష్**







నిడదవోలు ఏప్రిల్ 1 మనం న్యూస్ రాష్ట్ర ప్రభుత్వం మానవీయ కోణంలో ఆలోచించి ఎన్ఆర్ఈజీఎస్ పథకం ద్వారా చేపట్టిన బృహత్ కార్యక్రమం "పశువుల త్రాగునీటి తొట్టె నిర్మాణం" అని మంత్రి కందుల దుర్గేష్ పేర్కొన్నారు. మంగళవారం తూర్పుగోదావరి జిల్లా నిడదవోలు నియోజకవర్గం పెరవలి మండలంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మంత్రి కందుల దుర్గేష్, జిల్లా కలెక్టర్ పి. ప్రశాంతి పాల్గొన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ల నేతృత్వంలో ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా పొలాల్లో నీటిని నిల్వ చేసుకునే ఫామ్ ఫాండ్స్ కార్యక్రమం చేపట్టమని ప్రస్తుతం పశువులకు తాగునీటి తొట్టె లాంటి వినూత్నమైన కార్యక్రమం చేపట్టడం అభినందనీయం అన్నారు. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ వేసవి లో నీటి ఎద్దడి ఏర్పడిన సమయంలో మనుషుల దాహార్తి కోసమే కాదు పశువుల దాహార్తి గురించి కూడా ఆలోచించిన మంచి మనసున్న ప్రభుత్వం కూటమి ప్రభుత్వం అని అన్నారు. మానవజాతికి సంపాదన అందించే పశు సంపదను మనం కాపాడుకోవాలని ఈ సందర్భంగా తెలిపారు.. మూగజీవాళ్ల గురించి గతంలో ఎవరు ఆలోచించని విధంగా చేపట్టిన కార్యక్రమంగా అభివర్ణించారు. నీటి ఎద్దడి తలెత్తున సమయంలో పశువులకు గ్రామాల్లోనే నీటిని సమకూర్చడం మంచి ఆలోచనగా పేర్కొన్నారు. ఆవులు, మేకలు, గొర్రెలు ఇలాంటి పశు సంపద వేసవికాలంలో నీరు ఎక్కడ దొరుకుతుందా అని అలమటించే రోజులు చూస్తున్నామన్నారు. ఈ క్రమంలో తూర్పుగోదావరి జిల్లా పెరవల్లి మండలంలోని పెరవల్లి గ్రామంలో కార్యక్రమం ప్రారంభించడం ఆనందంగా ఉందన్నారు. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ పశువులకు నీటి తొట్టెల ఏర్పాటు విషయంలో జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారుల తీరును ప్రశ్నించారు. నిడదవోలు నియోజకవర్గానికి కేవలం ఒకే ఒక నీటి తొట్టిని మంజూరు చేయడం బాధాకరమన్నారు. పశు సంపద అత్యధికంగా ఉన్న నియోజకవర్గంలో ఈ రకమైన ప్రతిపాదనలు పంపడంలో జిల్లా అధికారుల నిర్లక్ష్యం సరికాదన్నారు.మంత్రిగా తనను, స్థానిక నేతలను సంప్రదించకుండా కేవలం ఒకే ఒక నీటి తొట్టకు ప్రతిపాదన పంపడం ఏమిటని ప్రశ్నించారు. నిడదవోలు నియోజకవర్గం లో కనీసం 55 పశువుల తొట్టెలు ఉండాలని అన్నారు. మూగజీవాళ్ల బాధ పట్టదా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. నిడదవోలను అభివృద్ధికి దగ్గర చేయాలని అధికారులకు ఆదేశించారు. దయచేసి దూరం చేయొద్దన్నారు. ఎన్ఆర్ఈజీఎస్ రోడ్ల విషయంలో కూడా తాను ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రత్యేకంగా కోరానని, ఆ రోడ్లు మాత్రమే వచ్చాయని, ఇతరత్రాభివృద్ధి కార్యక్రమాలకు నియోజకవర్గ నోచుకోవడం లేదని అధికారులను నిలదీశారు.. నిడదవోలు నియోజకవర్గం తనకు ముఖ్యమని మంత్రి కందుల దుర్గేష్ అన్నారు.. తాను ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గం లోనే అభివృద్ధి చూపించకపోతే ఇంకెక్కడ చూపించగలనని ప్రశ్నించారు.సౌమ్యుడుగా ఉన్న తనను అధికారుల పనితీరుతో వేరేలా మార్చవద్దన్నారు.కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పి. ప్రశాంతి, గ్రామ సర్పంచ్, డ్వామా పీడీ, డిఆర్డిఎ పీడీ, కూటమి నేతలు, రైతాంగం, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## పవన్ కళ్యాణ్ స్ఫూర్తితో జగ్గంపేట లో డొక్కా సీతమ్మ క్యాంటీన్లో అన్నదానం.



జగ్గంపేట ఏప్రియల్ 1:మనం న్యూస్. జగ్గంపేట నియోజకవర్గ కేంద్రమైన జగ్గంపేట టౌన్ పాత పోలీస్ స్టేషన్ ఆవరణలో ప్రతీ మంగళవారం జగ్గంపేట జనసేన పార్టీ ఇంచార్జ్ మరియు తుమ్మలపల్లి సత్యనారాయణ భూపతి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ తుమ్మలపల్లి రమేష్ ఆధ్వర్యంలో డొక్కా సీతమ్మ ఉచిత భోజన క్యాంటీన్ ను నిర్వహిస్తున్నారు .ఈ డొక్కా సీతమ్మ క్యాంటీన్ ప్రతి మంగళవారం ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం వరకు ఈ అన్నదానం జరుగుతుంది. ఈరోజు యొక్క మహా అన్నదాన కార్యక్రమానికి ఆర్థిక సహాయం అందించిన రామచంద్రపురం గ్రామానికి చెందిన జనసైనికుడు నాగమల్లి మణికంఠ. నాగమల్లి మణికంఠ గారి సతీమణి వీరమణి పుట్టినరోజు సందర్భంగా ఈ కార్యక్రమానికి ఏర్పాటు చేసినట్లు మణికంఠ తెలిపారు. ఈ కార్యక్రమానికి జగ్గంపేట జనసేన పార్టీ ఇంచార్జి తుమ్మలపల్లి రమేష్ హాజరై పేదలకు స్వయంగా అన్నం వడ్డించడం జరిగింది. ఈ సందర్భంగా జనసేన నాయకులు మాట్లడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి శ్రీ కొణిదల పవన్ కళ్యాణ్ గారు స్ఫూర్తితో గత ఎన్నికల అనంతరం నుండి జగ్గంపేట జనసేన పార్టీ ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్ గారు ఆధ్వర్యంలో ఈ డొక్కా సీతమ్మ అన్నదానం కార్యక్రమం నిర్వహిస్తున్నారని,ప్రతివారం పేదలు, ఇతర ప్రాంతాల నుండి జగ్గంపేట పని మీద వచ్చే వారు ఇక్కడ అన్నం స్వీకరించడం జరుగుతుంది అన్నారు. ఈ కార్యక్రమం లో నాగుమల్లి మణికంఠ రాజనాల శ్రీను, మాదారపు వీరబాబు,సూరపురెడ్డి నరేష్,కురుమళ్ళ నాగేశ్వరావు, సత్తి సోమరాజు, గంధం శ్రీనివాస్,డ్రిల్ మాస్టారు,కనకరాజు, సతీష్ ఇతరులు పాల్గొన్నారు.

## మన్యం వారి పాలెం వైసిపి నుండి పలువురు కార్యకర్తలు టిడిపిలో చేరిక.

**టిడిపి కండువాలతో సాదరంగా ఆహ్వానించిన టిడిపి జిల్లా అధ్యక్షులు జ్యోతుల నవీన్.**



జగ్గంపేట ఏప్రిల్ 1: మనంన్యూస్. జగ్గంపేట స్థానిక రావులమ్మ నగర్ లోని టిడిపి కార్యాలయంలో జగ్గంపేట మండలం మన్యం వారి పాలెం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు గాది శ్రీనివాసరావు, రెడ్డి వెంకటేశ్వర్లు, మరోతి వీరబాబు, మరోతి నాని, చైతన్య పైడిరాజు, పోతుల చంటి, ఓరుగంటి తాతబ్బాయి, కోన వీర వెంకట సత్యనారాయణ, మరుమర్తి చిన్న వెంకన్న, దేవర శంకర్, కొటికలపూడి అప్పారావు, మాసినేడి వీరబాబు, ఉప్పుల రాజబాబు, దేవర వీరబాబు, అడ్డూరి వెంకటేష్ తదితర వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందిన కార్యకర్తలు కాకినాడ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు జ్యోతుల నవీన్ సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. వీరందరికీ నవీన్ టిడిపి కండువాలతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వైసీపీ కార్యకర్తలు మాట్లాడుతూ కుటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత జగ్గంపేట నియోజకవర్గంలో ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, జిల్లా టిడిపి అధ్యక్షుడు జ్యోతుల నవీన్ నాయకత్వంలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలతో నియోజకవర్గం ప్రగతి పదంలో నడిపిస్తున్నారని వారి నాయకత్వంలో పనిచేయడానికి ఈరోజు టిడిపిలో జాయిన్ అవుతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్వీఎస్ అప్పలరాజు, మార్చి భద్రం, దేవరపల్లి మూర్తి, రేఖ బుల్లి రాజు మాజీ సర్పంచ్ పోట్రూ కృష్ణ, గ్రామ టిడిపి అధ్యక్షులు పోట్రూ రాముడు, బొడ్డు బుజ్జి, పంచాయతీ వార్డు సభ్యులు మీసాల సత్తిబాబు, భూపతిపాలెం రెసిడెన్షియల్ స్కూల్ డైరెక్టర్ దేవర లోవ ప్రసాద్, వార్డ్ మెంబర్ మరోతి సూర్యచంద్ర, తూరుపల్లి నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రెస్ క్లబ్ భవనం అదనపు గదుల నిర్మాణం కోసం జర్నలిస్ట్ ఉదయ భాస్కర్ విరాళం రూ.10,116 అందజేత



పాలకొల్లు, ఏప్రిల్ 1,మనం ప్రతినిధి మన తెలుగు తేజం జాతీయ అవార్డు గ్రహీత.. అక్షర దీక్ష జాతీయ అవార్డు గ్రహీత.. పశ్చిమ గోదావరి జిల్లా ఉత్తమ జర్నలిస్ట్ అవార్డు గ్రహీత.. రంగస్థలం నటుడు దర్శకుడు.. ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ పశ్చిమగోదావరి జిల్లా ఉపాధ్యక్షులు గుమ్ములూరి ఉదయ భాస్కరరావు పాలకొల్లు ప్రెస్ క్లబ్ భవన నిర్మాణానికి రూ.10,116 విరాళం ఇచ్చారు. పాలకొల్లు ప్రెస్ క్లబ్ కార్యాలయంలో.. రు.10,116 చెక్కును రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు చేతుల మీదుగా పాలకొల్లు ప్రెస్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు విన్నకోట వెంకటరమణ, సాంబశివరావు, ట్రెజరర్ తోట రాంబాబు లకు ఉదయ భాస్కరరావు మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా సీనియర్ జర్నలిస్టు ఉదయభాస్కర్ ను మంత్రి నిమ్మల రామానాయుడు, ప్రెస్ క్లబ్ సభ్యులు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఐజేయు సభ్యులు ముత్యాల శ్రీనివాస్, చిన్న పత్రికల జిల్లా అధ్యక్షులు కాగిత సూర్యనారాయణ, బుద్ధిగ గోపి, కూనపరెడ్డి చిన్ని, మండెల అప్పలరాజు, పిటి వెంకటేశ్వరరావు, కాపిశెట్టి గోపాలరావు, గోపీ, జయ రామకృష్ణ, మానాపురం సత్యనారాయణ, పడాల గోపికృష్ణ, నేత్రన్ దుర్గేష్, తాళ్ల రాఘవ, తమ్మినీడి మురళి, శాంతారామ్, ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు.

## ఆయుర్వేదం ఆధారంగా ఏడు రోజుల ఆహార ప్రణాళిక



గాంధీనగర్ ఏప్రిల్ 1 మనం న్యూస్: ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి సరైన ఆహారం తీసుకోవడం అవసరమని, ఇంట్లో తయారుచేసిన నెయ్యి, కూరగాయల సూప్‌లు, ఆకుకూరలు, బాదం వంటి ప్రోటీన్ యొక్క సహజ వనరును రోజువారీ ఆహారంలో చేర్చుకోవాలని ఆయుర్వేద నిపుణురాలు డాక్టర్ మధుమిత కృష్ణన్ సిఫారసు చేస్తున్నారు. ఇందుకోసం ఆమె ఏడు రోజుల ఆయుర్వేద ఆహార ప్రణాళికను సూచించారు. వ్యక్తిగత అవసరాలు, ప్రాధాన్యతల ఆధారంగా ఎల్లప్పుడూ భోజనాన్ని ఎంచుకోవాలని అన్నారు. సమతుల్య భోజనం కోసం తీపి, పులుపు, ఉప్పు, చేదు, ఘాటు, వగరు అనే ఆరు రుచులను చేర్చుకోవాలని చెప్పారు. ఈ సరళమైన ఆయుర్వేద ఆహార ప్రణాళికను అనుసరించడం ద్వారా, జీర్ణక్రియ, రోగనిరోధక శక్తిని పెంచుకోవచ్చని, కాలానుగుణ ఆరోగ్య సమస్యలకు దూరంగా ఉండవచ్చని మధుమిత కృష్ణన్ పేర్కొన్నారు.

## పాస్టర్ ప్రవీణ్ కుమార్ మరణము క్రైస్తవ సమాజానికి తీరని లోటు

**సంతాపం తెలిపిన తెలుగు బాప్టిస్ట్ చర్చ్ ఫ్రైజర్ పేట సంఘ కమిటీ సభ్యులు**




గాంధీనగర్, ఏప్రిల్ 1, మనం న్యూస్:పాస్టర్ ప్రవీణ్ కుమార్ మరణము క్రైస్తవ సమాజానికి తీరని లోటు అని సంఘకాపరి రెవ కొమ్ము నిక్సన్ ఆంద్రూస్ అన్నారు. ఈ మేరకు పాస్టర్ ప్రవీణ్ కుమార్ కు తెలుగు బాప్టిస్ట్ చర్చ్ ఫ్రైజర్ పేట సంఘ కమిటీ సభ్యులు సంతాపం తెలిపారు.ఈ సందర్బంగా మంగళవారం ఫ్రైజర్ పేటలో తెలుగు బాప్టిస్ట్ చర్చ్ నందు సంఘకాపరి రెవ కొమ్ము నిక్సన్ ఆంద్రూస్ మాట్లాడుతూపాస్టర్ ప్రవీణ్ మరణం పై అనేక అనుమానాలు ఉన్నాయని ప్రభుత్వం సత్వరమే న్యాయం పరమైన విచారణ పూర్తిచేసి నిజానిజాలను వెలుగులోకి తీసుకురావాలని ఆయన కోరారు.సెక్రెటరీ ముళ్లపాటిరాజ్ మాట్లాడుతూ ప్రవీణ్ సమాజానికే కాకుండా దళిత బహుజన వర్గాలకు, నిరుపేదలకు అనేకమైనటువంటి సేవా కార్యక్రమాలను చేస్తున్నారని అటువంటి వ్యక్తి మరణము క్రైస్తవ సమాజానికి తీరనిలోటు అని అన్నారు.కార్యక్రమంలో చైర్మన్ కె.సాల్మన్, ట్రజరర్ వి.సువర్ణరాజు, జాయింట్ సెక్రటరీ జె.జోషి, జాయింట్ ట్రజరర్ ఈ.దేవరాజ, కమిటీ పెద్దలు, సంఘ పెద్దలు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి సీఎం రిలీఫ్ ఫండ్ అందజేత



వేలేరుపాడు, 01, ఏప్రిల్ ( మనం న్యూస్ ): మండలంలో కోయ మధారం గ్రామానికి చెందిన జనసేన పార్టీ సానుభూతి పరుడు కొర్స. మంగారాజు గత కొద్ది రోజుల క్రితం "పారలసిస్"తో బాధ పడుతూ హాస్పిటల్లో ట్రీట్మెంట్ చేయించుకోవడం జరిగింది.అతనికి సీఎం రిలీఫ్ ఫండ్ క్రింద50737 వే ల రూపాయలు పోలవరం క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే చిర్రి. బాలరాజు చేతుల మీదుగా ఆయన కుటుంబ సభ్యులకు చెక్కును అందజేశారు. ఎమ్మెల్యే చిర్రి. బాలరాజు మాట్లాడుతూ కుటుంబంలో ఒకరూ అనారోగ్యం పాలైతే కుటుంబం మొత్తం ఇబ్బందులు పడుతుంది.వారికి కొంత ఆర్థిక సహాయం క్రింద కూటమి ప్రభుత్వం అందించడం జరుగుతుంది అని అన్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రి నారా.చంద్రబాబు నాయుడు దయతో 21 మంది లబ్ధిదారులకు 20,57,577 రూపాయలు సిఎంఆర్ఎఫ్ చెక్కులు అందించడం జరిగింది అని తెలిపారు. రాష్ట్ర ముఖ్య మంత్రి, నారా.చంద్రబాబు నాయుడు,ఉప ముఖ్యమంత్రి కొనె దల.పవన్ కళ్యాణ్ కు లబ్ధిదారుల తరుపున కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను అని అన్నారు.ఈ కార్యక్రమంలో వెలేరుపాడు జనసేన మండల అధ్యక్షులు గణేశుల. ఆదినారాయణ,ప్రధాన కార్యదర్శి పోట్ల. మోహన్ దొర, జనసేన సోషల్ మీడియా ఇన్చార్జి క్రాంతి కుమార్, మంగరాజు కుటుంబ సభ్యులు కొర్సా.బాబు,సున్నం.రవి పాల్గొన్నారు.

# గ్రామాల్లో ఉపాధి కూలీలకు పని కల్పించడమే ఎన్ఆర్ఈజీఎస్ ముఖ్య ఉద్దేశం



దంటగుట గ్రామంలో ఉపాధి హామీ పథకం పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావ్



హనుమాన్ జంక్షన్:ఏప్రిల్ 1మనం న్యూస్ గ్రామీణ ప్రాంతాల్లో కూలీలకు పని కల్పించడంతో పాటు గ్రామాల్లోని సమస్యలు పరిష్కారానికి, గ్రామాల అభివృద్ధికి మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం దోహదపడుతోందని ప్రభుత్వ విప్, గన్నవరం నియోజకవర్గ శాసన సభ్యులు యార్లగడ్డ వెంకట్రావు అన్నారు. బాపులపాడు మండలం దంటగుంట్ల గ్రామంలో మంగళవారం ఉదయం సామాజిక పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురికి పింఛన్లు పంపిణీ చేసిన ఆయన అనంతరం ఉపాధి హామీ పథకంలో చేపట్టిన లింకు రోడ్డు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా గ్రామానికి వచ్చిన యార్లగడ్డ కు మేళతాళాలతో స్వాగతం పలికి నిలువెత్తు పూలదండ వేసి పూలవర్షం కురిపిస్తూ గ్రామస్థులు ఘన స్వాగతం పలికారు. యార్లగడ్డ ప్రజలతో మమేకమై వారి సమస్యలను అడిగి తెలుసుకుంటూ గ్రామంలో ఇంటిఇంటికి తిరిగి పెన్షన్లు పంపిణీ చేశారు. అనంతరం ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న కూలీలతో ముఖాముఖి నిర్వహించారు. దినసరి వేతనం ఎంత వస్తుంది పెంచిన వేతనం సక్రమంగా అందుతుందా లేదా అని అడిగి తెలుసుకున్నారు. గ్రామంలోని త్రాగునీటి చెరువు పూడిక తీసి మంచినీటితో నింపాలని పంచాయతీ అధికారులకు సూచించారు. గ్రామంలో అంతర్గత రహదారుల సమస్య గురించి కొందరు ప్రస్తావించారు. త్వరలోనే అంతర్గత రహదారుల అభివృద్ధి, డ్రైనేజీ సమస్యలను తీర్చేలా చర్యలు తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా యార్లగడ్డ మాట్లాడుతూ తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలోని అధ్వానంగా ఉన్న రహదారుల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించామన్నారు. ప్రత్యేకంగా నిధులు కేటాయించి రహదారులను నిర్మిస్తున్నట్లు తెలిపారు. గన్నవరం నియోజకవర్గంలో ప్రధాన రహదారులన్నీ అభివృద్ధి చేయడంతో పాటు సుందరంగా తీర్చిదిద్దుతామని పేర్కొన్నారు. గన్నవరం విమానాశ్రయం నుంచి విజయవాడ వరకు రహదారి ఇరువైపులా సుందరీకరణ పనులు చేపట్టినట్లు చెప్పారు. అలాగే మండల కేంద్రమైన హనుమాన్ జంక్షన్( బాపులపాడు ) లోను ప్రధాన రహదారిపై మొక్కలు నాటి పచ్చదనం పెంపొందించేందుకు ఇప్పటికి అధికారులకు సూచనలు ఇచ్చినట్లు ఆయన తెలిపారు. కుల మత రాజకీయాలకు అతీతంగాఅర్హులైన ప్రతి ఒక్కరికి పింఛన్లు అందిస్తామని ఆయన భరోసా ఇచ్చారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సహకారంతో గన్నవరం నియోజకవర్గ అభివృద్ధికి చిత్తశుద్ధితో కృషి చేస్తున్నానని చెప్పారు. ఈ కార్యక్రమంలో దంటగుంట సర్పంచ్ యజ్ఞవరపు వెంకట రంగారావు, పంచాయతీ పాలకవర్గ సభ్యులు, జనసేన పార్టీ గన్నవరం నియోజకవర్గ సమన్వయకర్త చలమలశెట్టి రమేష్ బాబు, దయాల రాజేశ్వరరావు,మూల్పూరి సాయి కళ్యాణి, ఆళ్ల వెంకట గోపాల కృష్ణ, వేగిరెడ్డి పాపారావు, చిరుమామిళ్ల సూర్యం,కొమ్మారెడ్డి రాజేష్, చలసాని శ్రీనివాసరావు, లింగం శ్రీధర్ ,పుట్టా సురేష్ , మాదాల శ్రీనివాసరావు,కాటూరి విజయభాస్కర్, కడగల శ్రీనివాసరావు,చింతల వెంకట శివ అప్పారావు, దన్నే దుర్గారావు, గండేపూడి నితీష్ కుమార్, ఎంపీడీవో జోగేశ్వరరావు, ఏపీవో సేవా అశోక్ కుమార్, పంచాయతీ రాజ్ శాఖ ఏఇ దోమతోటి జై రాజు తదితరులు పాల్గొన్నారు.

# సెంట్రల్ డెల్టాకు గుండెకాయ లొల్ల లాకుల సిస్టమ్

- వాటి ఆధునికీకరణకు అందరూ కృషి చేయాలి.
- నియోజకవర్గ డిస్టిబ్యూటరీ, సాగునీటి సంఘాల సమావేశంలో ఎమ్మెల్యే సత్యానందరావు.
- సమావేశంలో పాల్గొన్న డీసీ చైర్మన్ గుబ్బల,వైస్ చైర్మన్ కరుటూరి,ఇరిగేషన్ అధికారులు,కమిటీల చైర్మెన్ లు.





ఆత్రేయపురం ఏప్రిల్ 01 మనం న్యూస్. సెంట్రల్ డెల్టాకు సాగునీరు అందించడంలో ఆనాడు అపరభగీరథుడు కాటన్ మహాశయుడు నిర్మించిన లొల్ల లాకుల సిస్టమ్ గుండెకాయ లాంటిదని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు పేర్కొన్నారు. ఆత్రేయపురం లొల్ల లాకుల వద్ద ఏర్పాటు చేసిన వాటర్ డిస్ట్రిబ్యూటరీ, సాగునీటి సంఘాల సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పారిశ్రామికంగా అభివృద్ధి లేని మన జిల్లా వాసులంతా వ్యవసాయమే ఆధారంగా జీవిస్తున్నామని అన్నారు. సాగునీటిపై ఆధారపడి వ్యవసాయాన్ని అభివృద్ధి చేసుకోవడం ప్రధానమైన లొల్ల లాకుల ఆధునీకరణ కోసం ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, సంబంధిత శాఖా మంత్రి నిమ్మల రామానాయుడు ను ప్రత్యేకంగా కోరడం జరిగిందని, మన జిల్లా ఇంచార్జ్ మంత్రి అచ్చెన్నాయుడు కూడా ఇందుకు పూర్తి సహకారం అందిస్తున్నారని చెప్పారు. తద్వారా వ్యవసాయం అభివృద్ధి చెందితే రైతులు బాగుపడతారని అలాగే రైతాంగం పై ఆధార పడిన అన్ని వర్గాల వారికి మేలు జరుగుతుందన్నారు. అలాగే మరో ప్రక్కన టూరిజంకు అనువుగా ఉన్న ప్రాంతాలు మన కోనసీమలో చాలా ఉన్నాయని ఎకో టూరిజం అభివృద్ధి చేయాలని కూడా ముఖ్యమంత్రిని ఆయా శాఖ మంత్రిని కోరడం జరిగిందని అందుకు అనుగుణంగా అడుగులు కూడా పడుతున్నాయని వివరించారు. ఈ అభివృద్ధి కోసం నా వంతు సంపూర్ణ కృషి చేస్తానని అలాగే రైతుల సమస్యల పట్ల కమిటీల చైర్మెన్ లు పని చేయాలని ఎమ్మెల్యే సత్యానందరావు సూచించారు. జనసేన ఇంచార్జ్ బండారు శ్రీనివాస్, గోదావరి సెంట్రల్ డెల్టా చైర్మెన్ గుబ్బల శ్రీనివాస్, వైస్ చైర్మెన్ కరుటూరి నరసింహారావు, ఆకుల రామకృష్ణ, కేవీ సత్యనారాయణ రెడ్డి, ఇరిగేషన్ అధికారులు పాల్గొన్న ఈ కార్యక్రమంలో ఇటీవల కొత్తపేట నియోజకవర్గంలో చైర్మెన్ లుగా ఎన్నికైన అందరినీ సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## లకిరెడ్డి మురళీ కృష్ణ రెడ్డి 50 వ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని వెల్వడం చలివేంద్రము లో మజ్జిగ, పంపిణీ






మైలవరం ఏప్రిల్ 01 మనం న్యూస్ :లకిరెడ్డి పాపులమ్మ మెమోరియల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు చదువుకొన్న పూర్వపు విద్యార్థుల సంఘం సహకారముతో వెల్వడం మెయిన్ సెంటర్ నందు నిర్వహిస్తున్న కూలింగ్ మంచి నీటి చలివేంద్రం వద్ద మజ్జిగ, వెజిటేబుల్ బిర్యానీ, చెక్కర పొంగలి, అరటి కాయల పంపిణీ చేయడం జరిగింది. లకిరెడ్డి మురళీ కృష్ణ రెడ్డి (యుఎస్ఎ ) 50వ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని వారి నాన్న ప్రవాస భారతీయులు లకిరెడ్డి చిన్న పుల్లా రెడ్డి సహకారం తో ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు విద్యార్థి సంఘం నాయకులు గూడూరు నాగి రెడ్డి తెలిపారు. సుమారు 600 మంది కి పైగా మజ్జిగ, వెజిటేబుల్ బిర్యానీ, చెక్కర పొంగలి, అరటి కాయలు పంచడం జరిగింది. ముందుగా లకిరెడ్డి చిన్న పుల్లా రెడ్డి వెల్వడం మోడల్ స్కూల్ నందు కేక్ కటింగ్ చేసి బాలబాలికలకు కేక్, అరటికాయలు పంచడం జరిగింది. తర్వాత పూర్వ విద్యార్థుల చలివేంద్రము లోను కేక్ కట్ చేసి పాదచారులకు, ప్రయాణీకులకు మజ్జిగ, వెజిటేబుల్ బిర్యానీ, చెక్కర పొంగలి, అరటి కాయల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పుల్లా రెడ్డి మాట్లాడుతూ పూర్వ విద్యార్థులు అందరూ కలసి ఎన్నో వ్యయప్రయాసల కోర్చి గత ఏడు సంవత్సరాలుగా వేసవి కాలం లో రోజు చల్లటి మంచి నీటి చలివేంద్రం తో పాటు మజ్జిగ పంపిణీ చేయడం చాలా అభినందనీయం అని, పూర్వ విద్యార్థులందరి సహకారంతో ఇటువంటి మంచి కార్యక్రమాన్ని నిర్వహించడంలో గూడూరు నాగిరెడ్డి కృషి చాలా గొప్పదని కొనియాడారు. పుట్టిన రోజులు, పెళ్లి రోజులు మొదలగు కార్యక్రమాల సందర్భంగా గ్రామస్తులెవరైనా ఈ చలివేంద్రం వద్ద మజ్జిగ పంపిణీ చేస్తుకొనేందుకు అవకాశం కలిపిస్తున్నామని, పూర్వపు విద్యార్థి సంఘం నాయకులు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ మైలవరం సబ్ బ్రాంచ్ సెక్రటరీ మరియు ట్రెజరర్ గూడూరు నాగి రెడ్డి తెలియజేసారు. పంపిణీకి ఆర్థిక సహకారం అందించిన లకిరెడ్డి చిన్న పుల్లా రెడ్డి ని అభినందించారు. సంఘం తరుపున అంబటికేశవ రావు, ఆనం వెంకటేశ్వర రావు, వేముల సూరయ్య, విజయ లక్ష్మీ తదితరులు హాజరైనారు.

## రాజోలులో అట్టహాసంగా ప్రారంభమైన అంబేడ్కర్ జయంతోత్సవాలు



రాజోలు, ఏప్రియల్ 1 : మనం న్యూస్ రాజోలు నియోజకవర్గంలో ప్రపంచ మేధావి భారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న బాబాసాహెబ్ డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జయంతోత్సవాలు ఘనంగా ప్రారంభమైయ్యాయి. ఈ మేరకు డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమజిల్లా రాజోలు అంబేడ్కర్ సామాజిక భవనంలో రాజోలు నియోజకవర్గ అంబేడ్కర్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని రాజోలు సర్పంచ్ రేవు జ్యోతి, డాక్టర్ రాపాక రమేష్ బాబు, తెన్నేటి కిషోర్ లు ప్రారంభించారు. తొలుత శివకోటి గ్రామ సర్పంచ్ నక్కా రామారావు బాబాసాహెబ్ అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం దళిత చైతన్య వేదిక ఉపాధ్యక్షులు చిలకపాటి శ్రీధర్ అధ్యక్షతన జరిగిన బాబాసాహెబ్ అంబేడ్కర్ జయంతి సభను దళిత చైతన్య వేదిక వ్యవస్థాపకులు బత్తుల మురళీకృష్ణ ప్రార్ధన గీతాన్ని ఆలపించి ప్రారంభించారు. అనంతరం జేఏసీ రాజోలు మండల అధ్యక్షులు మట్టా సురేష్ కుమార్, బీఎస్పీ రాజోలు నియోజకవర్గ ఇంచార్జ్ పులపకూర లిలిని ఆశారాణి,సఖినేటిపల్లి మండల జేఏసీ అధ్యక్షులు తాడి సహదేవుడు, నేతల నాని తదితరులు అంబేడ్కర్ జీవిత విశేషాలపై మాట్లాడారు. తదుపరి బుద్ధల బ్లడ్ బ్యాంక్ కు సుమారు 50 మంది యువకులు రక్తదానం చేశారు. ఈ సందర్భంగా దళిత చైతన్య వేదిక వ్యవస్థాపకులు బత్తుల మురళీకృష్ణ మాట్లాడుతూ రాజోలు నియోజకవర్గంలో ఏప్రియల్ 14 వ తారీఖున జరిగే అంబేడ్కర్ జయంతోత్సవాలను మంగళవారం నుండి ప్రారంభించినట్లు తెలిపారు. రక్తదానం చేసిన యువకులను మాజీ ఎమ్మెల్యే మనేపల్లి అయ్యాజీ వేమ, డిహెచ్పీఎస్ జిల్లా గౌరవాధ్యక్షులు దేవ రాజేంద్రప్రసాద్, సరేళ్ళ విజయప్రసాద్, కొల్లాబత్తుల సతీష్, రాపాక మహేష్, కుసుమ రాజుకుమార్, కారుపల్లి శ్రీనివాస్, బుంగ శ్రీను, బొడ్డపల్లి ప్రసాద్ తదితరులు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆర్గనైజర్స్ నల్లి చిన్న, బాలు, మోకా దీలిప్, రాపాక సురేష్, జేటి,జిల్లెళ్ళ ఉదయ్, బత్తుల రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## లబ్ధిదారులకు పెన్షన్ పంపిణీ



కాట్రేనికోన ఏప్రిల్ 1 మనం న్యూస్ ప్రతి గ్రామంలో ఉద్యోగుల ద్వారా ఇంటింటికి వెళ్లి సామాజిక భద్రత పింఛన్లు అందించారని కాట్రేనికోన ఎంపీడీవో ఎస్ వెంకటాచలం తెలిపారు క్షేత్ర స్థాయిలో గ్రామ కార్యదర్శి సమన్వయంతో పనిచేసి పింఛన్లు పంపిణీ సజావుగా సాగేలా చేస్తున్నామన్నారు,ఎంపీడీవో వెంకటాచలం మాట్లాడుతూ ఎక్కడ ఎలాంటి ఇబ్బంది లేకుండా లబ్ధిదారులకు ఇంటి వద్ద పింఛన్ నగదును సిబ్బందిఅందజేశామన్నారు,మొదటి రోజు వివిధ కారణాల మూలంగా ఎవరైనా మిగిలి ఉంటే రెండో రోజు ఆ ప్రక్రియను పూర్తి చేయాలన్నారు. లబ్ధిదారుల ఇళ్ల వద్ద నుంచి ఎక్కువ దూరంలో పింఛన్ పంపిణీ చేయాల్సి వస్తే అందుకు తగిన కారణాన్ని ఎన్టీఆర్ భరోసా మొబైల్ యాప్ లో నమోదు చేయాలన్నారు, మండల పరిధిలో 90 శాతం లబ్ధిదారులకు సామాజిక పింఛనలు పంపిణీ చేశామన్నారు, ఈ కార్యక్రమలలో ఎంపీపీ కోలాటి సత్యవతి,మత్స్యకార కార్పొరేషన్ మాజీ చైర్మన్ నాగిడి నాగేశ్వర రావు,సర్పంచులు ఎంపీటీసీలు కూటమి నాయకులు, సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

మనం

బుధవారం 02 - 04 - 2025

# ఇంటర్మీడియట్ సెకండియర్ క్లాసులు ప్రారంభం



జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖాధికారి వనుము సోమశేఖర రావు

అమలాపురం ఏప్రిల్ 1 మనం ప్రతినిధి గతంలో ఇంటర్మీడియట్ విద్యా సంవత్సరం జూన్ 1వ తేదీ నుంచి ప్రారంభమవుతూ ఉండేదని. ఈ సంవత్సరం ముందు గానే కళాశాల లు ప్రారంభింపబడ తాయని ఇంటర్మీడియట్ విద్యా మండలి సెక్రెటరీ తెలియజేశారని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖాధికారి వనుము సోమశేఖర రావు తెలియజేశారు. దాని ప్రకారం ఏప్రిల్ ఒకటో తేదీ మంగళవారం నుండి ప్రభుత్వ, ఎయిడెడ్ జూనియర్ కళాశాలలలో ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు తరగతులు నిర్వహించబడు తున్నాయన్నారు.. ఏప్రిల్ ఏడవ తేదీ నుంచి మొదటి సంవత్సరం విద్యార్థులకు అడ్మిషన్లు ప్రారంభమవుతాయని, అదే రోజు నుంచి బోధనా తరగతులు కూడా నిర్వహించ బడతాయని సోమశేఖర రావు తెలిపారు. పదవ తరగతి చదివిన పిమ్మట ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో చేరుతున్న విద్యార్థులకొరకు , పాఠశాల విద్య , ఇంటర్మీడియట్ విద్య మధ్య బోధనకై కొంత సిలబస్ ను 'బ్రిడ్జి కోర్స్' పేరుతో ఉపన్యాసకులు బోధిస్తారని. ఈ బోధన కోసం ప్రథమ, ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు కొంత సిలబస్ ను ఇంటర్మీడియట్ విద్యా మండలి సూచించిందని, ఆయన వివరించారు.. ఆ పాఠ్యాంశములను ప్రిన్సిపల్ యొక్క మార్గదర్శకత్వంలో ఉపన్యాసకులు ఏప్రియల్ 23వ తేదీ వరకు బోధిస్తారని, ఏప్రిల్ 24 నుంచి జూన్ 1వ తేదీ వరకు వేసవి సెలవులు ఉంటాయని,. జూన్ రెండవ తేదీన కళాశాలలు పునః ప్రారంభింపబడతాయని ఆయన చెప్పారు. ఈ విద్యా సంవత్సరంలో ప్రశ్న పత్రాలలో ఒక మార్కు ప్రశ్నలు ఇవ్వబడతాయని,. ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు ఈ ఏ పి సెట్ కొరకు, పోటీ పరీక్షల కొరకు శిక్షణ ఇస్తారని ఆయన తెలిపారు. ఇంటర్మీడియట్ బోర్డు సెక్రటరీ వారి సూచనల మేరకు ప్రిన్సిపల్స్, లెక్చరర్స్ పదవ తరగతి విద్యార్థులను, వారి తల్లితండ్రులను వారి ఇళ్ల వద్ద కలిసి ప్రభుత్వ జూనియర్ కళాశాలలలో చేరమని కోరుతున్నారని ఆయన తెలిపారు.: విద్యార్థుల యొక్క తల్లిదండ్రులు ఈ అవకాశాన్ని తమ పిల్లలు పూర్తిగా సద్వినియోగం చేసుకునేలా చూడవలసిందిగా సోమశేఖర రావు కోరారు.. వేసవి సెలవులలో కూడా సిలబస్ లోని ముఖ్యాంశాలను చదువుకున్న యెడల విద్యార్థులకు అన్ని సబ్జెక్ట్స్ పట్ల ఒక అవగాహన ఏర్పడుతుందని. ప్రభుత్వం ఈ ఏడాది ముందుగానే ప్రభుత్వ, జూనియర్ కళాశాలల లోని, హై స్కూల్ ప్లస్ లోని ఇంటర్మీడియట్ విద్యార్థులకు అచ్చు పుస్తకములను, నోట్ పుస్తకములను సరఫరా చేయడం జరుగుతున్నదని ఆయన వివరించారు.

# కవిరత్న డా.బాలచందర్ కు ఉగాది పురస్కారం

పెనుగొండ ఏప్రియల్ 1 మనం న్యూస్ : విశ్వావసు ఉగాది సందర్భంగా ప్రముఖ సాహిత్య సంస్థ తెలుగు వెలుగు సాహిత్య జాతీయ వేదిక ఆధ్వర్యంలో నిర్వహించబడిన కవితా పోటీల్లో పెనుగొండకు చెందిన ప్రముఖ కవి రచయిత ఆస్కా చైర్మన్ డాక్టర్ బాలచందర్ సాదే పాల్గొని గేయ కవితను సమర్పించారు ఆయన రచించిన పికరాజ హితము సమీక్షకుల మన్ననలందుకొంది గేయం ఈ విధంగా సాగింది..

**పికరాజమా అరుదెంచుమా**
**అవనిలోని వింతలన్ని పరికించుమా**
**మనుజులలో అంతరాలు వివరించుమా**
**భగవంతుని చెవిని చేరి వినిపించుమా**
**ప్రతి మదిలో అనురాగము తరుగుచున్నది**
**నేను నాదనె స్వార్థం పెరుగుచున్నది**
**జాలి ప్రేమ అనునవి అరుగుచున్నవి**
**దయయు కరుణ గుణములు కరుగుచున్నవి**
**మహిళల భద్రత ధరలో కరువైనది**
**ఆడ శిశువు కుటుంబాన బరువైనది**
**భ్రూణ హత్య చేయుట పరిపాటియైనది**
**ప్రాణాలు విలువ అసలే తెలియకున్నది**
**ప్రతి మనిషిలో కాఠిన్యం అధికమైనది**
**ప్రతి యెదలో కారుణ్యం శూన్యమైనది**



**ప్రతి నిముషం అమానుషం ప్రబలుచున్నది**
**ప్రతి వాదం మంచిని హరించు చున్నది**
**విశ్వావసు ఉగాదిలో విశ్వాసం ఉంచాలి**
**విజ్ఞానంతో ప్రజలు అజ్ఞానం త్రుంచాలి**
**భిన్నత్వంలో ఏకత్వం విధిగా పాటించాలి**

మతతత్వం వీడి జనులు ఒకటై ప్రేమించాలి...అంటూ సర్వజన హితము విశ్వావసు ఉగాదిని పికరాజము కోరుతుందని చక్కని కవితను అందించారని అభినందిస్తూ సంస్థ అధ్యక్ష కార్యదర్శులు పక్కి




రవిశేఖర సత్యనారాయణమూర్తి మోటూరి నారాయణరావు ముఖ్య సలహాదారు కిలపర్తి దాలినాయుడు విశ్లేషకులు మీసాల చిన గౌరినాయుడు శ్రీమతి నవనీత రవీందర్ బి హెచ్ వి రమాదేవి న్యాయ నిర్ణేత గౌరవరాజు సతీష్ కుమార్ కార్యవర్గం రోణంకి మీనాక్షి డా.బేతా శారదాదేవి తదితరులు బాలచందర్ ను ప్రశంసిస్తూ ఉగాది పురస్కారం ప్రశంసాపత్రం అందించినట్లు ఆయన విలేఖరులకు తెలిపారు ఈ సందర్భంగా యస్ వి కె పి కళాశాలల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా. కె రామచంద్రరాజు ప్రిన్సిపాల్ అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది మరియు విద్యార్థులు బాలచందర్ కు అభినందనలు తెలియజేశారు.

# ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడం నా బాధ్యత.



జ్యోతుల నెహ్రూ.



జగ్గంపేట ఏప్రిల్ 1: మనంన్యూస్. జగ్గంపేట మండలం ఇర్రిపాక గ్రామంలో గల మండల ప్రజాపరిషత్ ప్రాథమిక ఉన్నత పాఠశాల నందు యు.టి.ఎఫ్, జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో "మన ఊరు బడి- మన అందరి బడి" అనే పాఠశాలలో నమోదు పెంపుదల కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా విచ్చేసిన జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసే బాధ్యత తనది అని, ఈ ప్రభుత్వ పాఠశాలలో నమోదు పెంచడానికి గ్రామస్తులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, అందరూ కలిసి ఉమ్మడిబాధ్యత వహించడం ద్వారా మాత్రమే ప్రభుత్వం పాఠశాలలు బలోపేతం అవుతాయని తెలియచేశారు. ర్యాలీ నిర్వహించి ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ పాఠశాలలో మీ పిల్లలను చేర్పించాలని అన్నారు. ఇర్రిపాక , నరేంద్రపట్నం గ్రామంలో గల ప్రాథమికోన్నత పాఠశాలలను , ఉన్నత పాఠశాలలు గా అప్ గ్రేడ్ చేయడమైనది. వాటి కొనసాగింపు బాధ్యత గ్రామస్తులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ఉమ్మడిగా తీసుకోవాలని సూచించారు. అవసరమైన సహాయసహకారాలు తాను అందిస్తానని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో యు.టి.ఎఫ్. జిల్లా అధ్యక్షులు సి.హెచ్. సూరిబాబు మాట్లాడుతూ గత ప్రభుత్వం జి.ఓ. నం. 117 ద్వారా ప్రభుత్వ పాఠశాలలను నిర్వీర్యం చేసిందని, దానిని ఇప్పటి ప్రభుత్వం రద్దు చేసిందనీ, ప్రభుత్వం పాఠశాల వ్యవస్థను బలోపెతం చేసే విధముగా చర్యలు, ఈ ప్రభుత్వం తీసుకుంటుందని ఆశిస్తున్నాము అని తెలియచేశారు. ఉపాధ్యాయుల ఆర్థిక హక్కులకోసం మాత్రమే కాకుండా పాఠశాలలో నాణ్యతను పెంచడానికి, ప్రభుత్వం పాఠశాలల బలోపేతానికి యు.టి.ఎఫ్.ఎల్లప్పుడూ కృషి చేస్తుందని తెలియచేశారు. ఉచిత పోలిసెట్ కోచింగ్ అందులో భాగంగా పదవ తరగతి పూర్తి అయిన విద్యార్థుల కొరకు ఉచిత పోలిసెట్ కోచింగ్ ను స్థానిక జగ్గంపేట యు.టి.ఎఫ్. హోమ్ నందు ఏప్రిల్ 3వ తేది నుంచి నిర్వహిస్తుందని తెలియజేశారు. ఈ అవకాశాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఉచిత పాలీ సెట్ కొరకు సంప్రదించాల్సిన నంబర్లు 9866302442, 9059563337,9966270567. ఈ కార్యక్రమానికి సంధానకర్తగా యు.టి.ఎఫ్. జిల్లా కార్యదర్శి పి.వి.వి. సత్యనారాయణ గారు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా గౌరవాధ్యక్షుడు సాయిరాం జిల్లా ప్రధాన కార్యదర్శి నగేష్ ,జిల్లా ఆడిట్ కమిటీ కన్వీనర్ రాజబాబు , మండల యుటిఎఫ్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు వెంకటేశ్వరరావు , బాలాజీ గార్లు యుటిఎఫ్ కార్యకర్తలు జనవిజ్ఞాన వేదిక కార్యకర్తలు మండల విద్యాశాఖ అధికారి 1 మరియు 2 ఆర్.స్వామి, సుబ్రమన్యేశ్వరరావు గ్రామ పెద్దలు, స్థానిక గ్రామస్తులు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# ముగిసిన అంగనవాడి శిక్షణా తరగతులు




రావులపాలెం ఏప్రిల్ 01 మనం న్యూస్. మండలపరిధి ఈతకోట జడ్పీ ఉన్నత పాఠశాలలో ఐ సి డి ఎస్ ప్రాజెక్టు అధికారిణి ఎ గజలక్ష్మి ఆధ్వర్యంలో అంగన్వాడి కార్యకర్తలకు ఈనెల 28 న ప్రారంభమైన పోషన్ భీ-పఢాయ్ భీ శిక్షణా తరగతులు మంగళవారం తో ముగిసాయి. ఈ సందర్భంగా మంగళవారం నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో సిడిపిఓ గజలక్ష్మి మాట్లాడుతూ చిన్నారుల విద్య, ఆరోగ్యం విషయంలో అంగనవాడి కార్యకర్తలు తగు జాగ్రత్తలు పాటిస్తూ వారిపై శ్రద్ధ వహించాలన్నారు. 0-6 సం. పిల్లలను సంరక్షించడం, ఆటపాటల ద్వారా ఈ విద్యను అందించడం, ప్రత్యేక అవసరాల పిల్లలను గుర్తించడం, తల్లిదండ్రులకు ఇవ్వడం, తదితర అంశాలపై ఆమె కార్యకర్తలకు అవగాహన కల్పించారు. శిక్షణా తరగతులకు భోజన సదుపాయం ఐసిడిఎస్ ఆధ్వర్యంలో సిడిపిఓ గజలక్ష్మి ఏర్పాటు చేసారు. ఈశిక్షణా కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్లు నాగసత్యవేణి, ఫాతిమా బేగం, హిమశ్రీ, అరుంధతి అంగన్వాడీ కార్యకర్తలు, పాల్గొన్నారు.

# అమలాపురం డిపో నుండి జీడిమెట్లకు నూతన సూపర్ లగ్జరీ సర్వీసు ప్రారంభం



అమలాపురం ఏప్రిల్ 1 మనం ప్రతినిధి ప్రస్తుతం అమలాపురం డిపో నుండి హైదరాబాద్ వెళ్ళుట కొరకు ఈ సి ఐ ఎల్, బి హెచ్ ఈ ఎల్ మరియు శంషాబాదు ఎయిర్ పోర్టుకు బస్సు సౌకర్యం కలిగియున్నది. ప్రయాణికుల సౌకర్యాన్ని దృష్టిలో పెట్టుకొని అమలాపురం డిపో నుండి జీడిమెట్లకు (వయా రావులపాలెం, విజయవాడ, లక్డీకపూల్, అమీర్ పేట, నగర్, బాలానగర్, చింతల్ ) మీదుగా అమలాపురం నుండి సూపర్ లగ్జరీ బస్సు ఈ నెల 4 %ఝు% తేదీ శుక్రవారం నుండి ప్రారంభించుట జరుగుచున్నదని అమలాపురం డిపో మేనేజర్ చల్లా సత్యనారాయణ మూర్తి తెలిపారు .ఈ సర్వీసు ప్రతిరోజు అమలాపురం నుండి సాయంత్రం 6.00 గం.ల.కు బయలుదేరి జీడిమెట్ల చేరుకుంటుందని , మరలా జీడిమెట్ల నుండి రాత్రి 8.15 గం.ల.కు బయలుదేరి అమలాపురం వచ్చును. కావున ప్రయాణికులు ఈ సదావకాశాన్ని వినియోగించుకోవలసినదిగా అమలాపురం డిపో మేనేజర్ తెలిపినారు.

# ఎస్.టి.యు అద్వర్యం లో మహిళా వికాసం




తాళ్లపూడి, 1 ఏప్రిల్ (మనం న్యూస్ ) రంజాన్ సంధర్బం గా రాజమహేంద్రవరం ఆనం రోటరీ హాలు నందు "వనితా వికాసం" 2025 పేరుతో మహిళ లకు ప్రత్యేక సమావేశం నిర్వహించారు. వనితా వికాసం నిర్వహించి దీని ద్వారా మహిళల ను ప్రోత్సహిస్తామని జిల్లా ఎస్టియు అధ్యక్షులు జె.డి.ఐ.జె డేనియల్ బాబు తెలిపారు. ఇకపై ప్రతి సంవత్సరం జనవరి 3 న సావిత్రీ భాయి పూలే జయంతి రోజున ఈ కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా నలు మూలలనుండి వచ్చిన మహిళ టీచర్లు చక్కని పాటలు, కవితలు, నాట్యాలు, సంగీతం రూపకాలు ప్రదర్శించారు. సుమారు 100 మంది కి పైగా మహిళలు పాల్గొన్న ఈ కార్యక్రమం లో ముఖ్య అతిథిగా ఎస్టియు రాష్ట్ర అధ్యక్షులు ఎల్. సాయి శ్రీనివాస్ విచ్చేసి మహిళల గొప్పదనాన్ని, పోరాటాలను మహిళా ప్రాధాన్యతను వివరించి, ఈ కార్యక్రమం ఏర్పాటు చేసిన జిల్లా శాఖను అభినందించారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి ఎం. లక్ష్మణరావు, ఆర్థిక కార్యదర్శి అర్జునుడు, రాష్ట్ర ఉపాధ్యక్షులు వి.సి జాకబ్, రాష్ట్ర కార్యదర్శి త్రినాథ్ బాబు, సూరిబాబు, శైలజ దుర్గా భవాని, జిల్లా మహిళా కన్వీనర్ జె డి సునీత, జిల్లా మహిళ కార్యదర్శి బి జ్యోతి, రూరల్ మండల ప్రధాన కార్యదర్శి ఆర్.ఎస్.ఎన్.ఎస్ సుజాత, వివిధ మండలాల బాధ్యుల పాల్గొన్నారు.

# పశువులకు దాహార్తిని తీర్చేందుకు నీటి తొట్లు నిర్మాణం



తాళ్లపూడి, 1 ఏప్రిల్ (మనం న్యూస్ )వేసవి లో పశువులకు దాహార్తి తీరే విధం గా నీటి ఎద్దడి ఎదుర్కొనెందుకు ప్రభుత్వ ఆదేశాల మేరకు నీటి తొట్టెల నిర్మాణం లను చేపట్టినట్లు ఎన్.ఆర్.జి.ఎస్ ఏపీవో సీఎచ్ రమాదేవి తెలిపారు. పశువులు ఎక్కువగా తిరిగే ప్రదేశాలలో వీటిని నిర్మిచాల్సి ఉండగా, దీనిలో భాగంగా మలకపల్లి, అన్నదేవరపేట గ్రామాల్లోని పశు వైద్యశాలల సమీపం లో నిర్మాణాలను చేపట్టినట్లు తెలిపారు. 38 వేల రూపాయలు నిర్మాణ వ్యయంగా నిర్ణయించారని, మండలానికి అయిదు నీటి తొట్టెలు మంజూరు అయ్యాయని, అవసరాన్ని బట్టి నిర్మాణాలు చేపడతామని, వీటి అవసరత ఉన్న వారు ఏన్.ఆర్.జి.ఎస సిబ్బంది కి సమాచారం అందించ వచ్చని అన్నారు. మలకపల్లి లో కార్య క్రమం లో సర్పంచ్ రాపాక రాజేశ్వరి, కార్యదర్శి కామేశ్వరి ఎం.ఆర్.జి.ఎస సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# తాళ్లపూడిలో రాష్ట్రీయ స్వయంసేవ సంఘ 100వ వార్షికోత్సవ వేడుకలు





తాళ్లపూడి, 1ఏప్రిల్ (మనం న్యూస్ )రాష్ట్రీయ స్వయంసేవ సంఘ 100వ సంవత్సరంలోకి అడుగుపెట్టిన సందర్భంగా దేశవ్యాప్తంగా ఆర్ఎస్ఎస్ అనేక కార్యక్రమాలను చేపడుతున్న సందర్భం గాను, ఆర్ఎస్ఎస్ వ్యవస్థాపకులు పరమ పూజనీయ డాక్టర్ కేశవరావు బలిరాం హెడ్గేవార్ జన్మదినం సందర్భంగాను తాళ్లపూడి కండ కేంద్రమైన తాళ్లపూడి గ్రామంలో ఆర్ ఎస్ ఎస్ కార్యకర్తలు పద సంచలనం కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి తాళ్లపూడి గోపాలపురం పోలవరం మండలాల నుంచి సుమారు 50 మంది స్వయం సేవకులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ప్రధాన వక్తగా ఎస్.ఎస్. ఎఫ్ జిల్లా కార్యదర్శి కర్రి శ్రీనివాస్ ప్రసంగించారు. అలాగే ఈ కార్యక్రమంలో రాజమండ్రి జిల్లా ఆర్ఎస్ఎస్ కార్యవాహ పల్లాల నారాయణ రెడ్డి పాల్గొన్నారు. ఆర్.ఎస్.ఎస్. విభాగ్ కారి కార్ని సభ్యులు మాణిక్యాలరావు, రాజమండ్రి జిల్లా రాజమండ్రి జిల్లా సామాజిక సమరసత ప్రముఖ బొర్ర శ్రీరామ్మూర్తి, తాళ్లపూడి ఖండ కార్యవాహ అడ్డా శ్రీరామ్మోహన్, త్రికండ కార్యవాహ అనంతం సాయి పాల్గొన్నారు.

# ఎంపీపీ"కొలాటి"కి అభినందనలు తెలిపిన మాజీ మంత్రి విశ్వరూప్



కాట్రేనికోన ఏప్రిల్ 1 మనం న్యూస్ కాట్రేనికోన ఎం.పి.పి కోలాటి సత్యవతి మాజీ మంత్రి వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పినిపే విశ్వరూప్ ను మర్యాద పూర్వకంగా కలిసారు మంగళవారం అమలాపురం లోని విశ్వరూప్ కార్యాలయంలో ఎంపీపీ సత్యవతి సత్యం లను అభినందించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ సీపీ కార్యదర్శి చెల్లుబోయిన శ్రీనివాస రావు,జడ్పిటిసి పందిరి శ్రీహరి. మున్సిపల్ కౌన్సిలర్లు చిట్టూరి పెదబాబు. చిత్రపు రామకృష్ణ. తిక్కిరెడ్డి వెంకటేష్ తదితరులున్నారు

# చెరువుల త్రవ్వకాలపై గ్రామస్థుల అభ్యంతరం



కాట్రేనికోన ఏప్రిల్ 1 మనం న్యూస్ కాట్రేనికోన మండల పరిధిలోని కందికుప్ప పంచాయతీ శివారుమిలటరీ పేటలో మల్లాడి రాంబాబు చెరువులు తవ్వకాలపై గ్రామ ప్రజలు అభ్యంతరం వ్యక్తం చేశారు,స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మా గ్రామానికి అనుకొని రొయ్యల చెరువులు వల్ల నీరు కాలుష్యంతో పాటు,చర్మవ్యాధులు వస్తున్నాయని గ్రామానికి చెందిన మహిళలు ఆవేదన వ్యక్తం చేశారు,ఎట్టి పరిస్థితుల్లోనూ చెరువు తవ్వకాలు జరపడానికి వీలులేదని రైతు రాంబాబుకి గ్రామ మహిళలు తెలియపరి చామన్నారు,యూత్ నాయకులు చల్లగల బాలు,అయితాబత్తుల నాని,వెంట్రు అజయ్,గెల్ల సురేష్ తదితరులు ఆధ్వర్యంలో వివిధ శాఖల అధికారులకు ఫిర్యాదు చేస్తామన్నారు.

# ఎంపిడిఓ ను కలిసిన ఆదివాసీ గిరిజన నాయకులు..



పోలవరం, ఏప్రియల్ 1(మనం న్యూస్): పోలవరం మండలం ఎంపిడిఓ చెరుకూరి శ్రీనివాస్ బాబుని మంగళవారం ఏజన్సీ ఆదివాసి గిరిజన నాయకులు మర్యాద పూర్వకంగా కలిశారు. స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో ఎంపిడిఓని కలిసి జిల్లెళ్ళగూడెం ఏజన్సీ పంచాయితీలో రోడ్లు, త్రాగునీరు, డ్రైనేజీ, సీసీ రోడ్లు, ఎంఎంఎస్ బిల్డింగులు మర్మత్తులకొరకు, వివిధ సమస్యల పరిష్కారం కోసం విన్నవించగా, సమస్యల పరిష్కారానికి ఆయన సానుకూలంగా స్పందించారని ఆదివాసి గిరిజన నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి నాయకులు కోటం లక్ష్మణరావు, సవలం బాలరాజు , ఐరపం కన్నపరాజు కొక్కెర రాము, కూర గంగరాజు, చోడెం రాంబాబు, కలుం ప్రశాంత్ , కలుం రామకృష్ణ కె. వెంకట్ పాల్గొన్నారు.

## విద్యార్థినీ విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థాయికి రావాలి

**తాసిల్దార్ ఎస్ఎం ఫాజిల్.**



పోదూరు ఏప్రియల్ 1 మనం న్యూస్ : విద్యార్థినీ విద్యార్థులు కష్టపడి బాగా చదువుకుని ఉన్నత స్థాయికి రావాలని తాసిల్దార్ ఎస్ఎం ఫాజిల్ అన్నారు. మంగళవారం పోదూరు మండలం గుమ్ములూరు గ్రామంలోని పదవ తరగతి పరీక్షలు జరుగుచున్న జిల్లా పరిషత్ హైస్కూలు లో ఆయన తనిఖీ చేశారు.పరీక్షలు ప్రశాంతంగా జరుగుచున్నందున, ఆయన హర్షం వ్యక్తం చేశారు.కాగా మంగళవారం పరీక్షకు226 మంది విద్యార్థులకు గాను 119 హాజరు అయ్యారని 7 గురు గైరహాజరైనారాని తాసిల్దార్ ఎస్ఎం ఫాజిల్ తెలియజేశారు. ఈ తనిఖీలో తాసిల్దార్ వెంట రెవెన్యూ ఇన్స్పెక్టర్ కందుల రాంబాబు, గ్రామ విఆర్వో తదితరులు పాల్గొన్నారు.

## నేడు కార్పొరేషన్ లోన్లు కు ఇంటర్వ్యూలు



తాళ్లపూడి, 1 ఏప్రిల్ (మనం న్యూస్ )కార్పొరేషన్ లోన్లు కు ఈ నెల 2 వ తేదీన ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ టి.బి.వి.రమణ, ఎంపీపీ జొన్నకుటి పోసిరాజులు పేర్కొన్నారు. బి.సి, ఈ.బి.సి, ఓ.సి కాపు లకు ప్రభుత్వం ద్వారా అందించే సబ్సిడీ రుణాలు కొరకు 651 మంది దరఖాస్తులు చేసుకున్నారని తెలిపారువీరందరికి ఎంపీడీఓ.కార్యాలయం లో రెండవ తేదీన జరగనున్నట్లు తెలిపారు. బి.సి.లకు 34, ఓ.సి కాపులకు 28, ఈ.బి.సి లు కమ్మ, బ్రాహ్మణ, వైశ్యుల కు 4 యూనిట్లు మండలనిమి కేటాయించారన్నారు. ఇవి కాక బిసి లకు జెనరిక్ మెడికల్ షాప్ 8లక్షలు, ఓ.కో కాపులకు 10 లక్షలతో మినీ డైరీ కూడా మండలానికి కేటాయించారని, బ్యాంకర్లు, ఎంపీపీ, ఎంపీడీఓ లు అద్వర్యం లో ఇంటర్వ్యూలు జరగనున్నట్లు తెలిపారు.

## పగడాల ప్రవీణ్ పాస్టర్ మరణం పై శాంతి ర్యాలీ




మైలవరం ఏప్రిల్ 01 మనం న్యూస్: స్థానిక క్రైస్తవ సంఘాల ఐక్య కార్యాచరణ కమిటీ వారు, గత మాసము 24వ తేదీన తూర్పు గోదావరి జిల్లా రాజమండ్రి దగ్గర కొంతమూరు అను గ్రామం వద్ద అనుమానాస్పద స్థితిలో మరణించిన పాస్టర్ పగడాల ప్రవీణ్ మరణం పై నిష్పక్షమైన పారదర్శక విచారణ జరిపించి న్యాయం చేయవలసిందిగా కోరుతూ స్థానిక పాస్టర్ల యూనియన్ కమిటీ లీడర్లు, సంఘా విశ్వాసులు మైలవరం పురవీధుల గుండ శాంతి ర్యాలీ నిర్వహించారు. చుట్టుపక్కల గ్రామాల నుండి నియోజకవర్గ, మండల స్థాయి క్రైస్తవ పాస్టర్లు మరియు క్రైస్తవ సంఘాలు, విశ్వాస సమాజము అనేకులుగా తరలివచ్చి అంతర్జాతీయ, జాతీయ క్రైస్తవ సువార్తికుడు పగడాల ప్రవీణ్ అనుమానాస్పద స్థితిలో మరణించగా, దీనికి యావత్ క్రైస్తవ సమాజము విచారణ వ్యక్తం చేస్తూ ఈ మరణం పై గల అనుమానాలను నివృత్తి చేసి నిష్పక్షపాతమైన, పారదర్శకమైన దర్యాప్తు జరిపించవలసిందిగా పాస్టర్ పగడాల ప్రవీణ్ కుటుంబమునకు, యావత్ క్రైస్తవ సమాజానికి న్యాయం చేయాలని పురవీధుల్లో, క్రైస్తవుల ఐక్యత వర్ధిల్లాలి, క్రైస్తవ, ముస్లిం, హిందూ సోదరుల ఐక్యత వర్ధిల్లాలి, అంటూ ప్రవీణ్ పగడాల కుటుంబానికి సత్వర న్యాయం జరగాలి అని, పాస్టర్ కుటుంబాలకు రక్షణ కల్పించాలి అని, ప్రభుత్వ ఉన్నత అధికారులకు విజ్ఞప్తి చేసుకుంటూ శాంతి ర్యాలీ చేస్తూ న్యాయం కోసం స్థానిక ఎమ్మార్వో కి మెమండ్రం సమర్పించడం అయినది. ఈ శాంతి ర్యాలీలో పుర ప్రముఖులు, క్రైస్తవ పెద్దలు, సహవాస నాయకులు, సంఘ కాపరులు, వందలాదిగా తరలివచ్చి ర్యాలీని జయప్రదం చేశారు.

## పటిష్ట పర్యవేక్షణతో సజావుగా పెన్షన్ల పంపిణీ

**పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో కలెక్టర్ డా. జి.లక్ష్మీశ, శాసనసభ్యులు తంగిరాల సౌమ్య**





నందిగామ ఏప్రిల్ ఒకటి మనం న్యూస్ ఎన్టీఆర్ భరోసా ద్వారా సామాజిక భద్రత పెన్షన్ల పంపిణీలో భాగంగా మంగళవారం జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ, ప్రభుత్వ విప్, స్థానిక శాసనసభ్యులు తంగిరాల సౌమ్య నందిగామ మండలం, ఐతవరం గ్రామంలో ప్రభుత్వ ఉద్యోగుల ద్వారా ఇంటింటికి వెళ్లి పెన్షన్లు అందిస్తున్న ప్రక్రియను పరిశీలించారు. కేటగిరీల వారీగా లబ్ధిదారులకు పెన్షన్ మొత్తాన్ని అందిస్తున్న తీరును పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ, శాసనసభ్యులు తంగిరాల సౌమ్య మాట్లాడుతూ గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో అధికారుల పర్యవేక్షణతో ఎక్కడా ఎలాంటి ఇబ్బంది లేకుండా లబ్ధిదారులకు పెన్షన్లు అందించడం జరుగుతోందన్నారు. స్వర్ణాంధ్ర ఏ 2047 లక్ష్యాలకు అనుగుణంగా పేదల జీవన ప్రమాణాలు పెంచేందుకు, పూర్తిస్థాయిలో పేదరిక నిర్మూలనకు జిల్లాస్థాయి ప్రణాళికల అమలుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు, కార్యక్రమాలను ప్రజలు సద్వినియోగం చేసుకుంటూ ఉన్నతంగా ఎదగాలన్నారు.కార్యక్రమంలో నందిగామ ఆర్డీవో కె.బాలకృష్ణ, స్థానిక అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు హాజరయ్యారు.

# వేసవి దృష్ట్యా పశువుల కోసం త్రాగు నీటి తొట్టెల నిర్మాణం పనులకి శ్రీకారం







- **జిల్లా వ్యాప్తంగా 157 పంచాయతీల పరిధిలో రూ.50.24 ల నీటి తొట్టెల నిర్మాణం**
- **మంత్రి కందుల దుర్గేష్**

నిడదవోలు ఏప్రిల్ ఒకటి మనం న్యూస్రాష్ట్ర ప్రభుత్వం ఉపాధిహామీ పథకం కింద వేసవి కాలంలో పశువులకు నీటి సౌకర్యం కల్పించేందుకు గ్రామాల్లో పశువుల నీటి తొట్టెల నిర్మాణాన్ని ప్రతిపాదించి జిల్లా వ్యాప్తంగా 15 మండలాల పరిధిలో 157 నీటి తొట్టెల నిర్మాణం పనులకి శ్రీకారం చుట్టడం జరిగిందని రాష్ట్ర పర్యాటక సాంస్కృతిక సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ , జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి పేర్కొన్నారు.స్థానిక పెరవలి మండలం ముక్కామల గ్రామంలో పశువుల నీటి తొట్టెల నిర్మాణం పనుల శంకుస్థాపన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ, పశువుల త్రాగునీటి అవసరాల కోసం చేపట్టిన తొట్టెలకు నీటి కనెక్షన్ సంబంధిత గ్రామ పంచాయతీ ద్వారా అందించడం జరుగుతుందన్నారు.రాష్ట్ర ప్రభుత్వం మానవీయ కోణంలో ఆలోచించి ఎన్ఆర్ఈజీఎస్ పథకం ద్వారా చేపట్టిన బృహత్ కార్యక్రమం “పశువుల త్రాగునీటి తొట్టె నిర్మాణం” అని మంత్రి అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ల నేతృత్వంలో ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా పొలాల్లో నీటిని నిల్వ చేసుకునే ఫామ్ ఫాండ్స్ కార్యక్రమం చేపట్టమని ప్రస్తుతం పశువులకు తాగునీటి తొట్టె లాంటి వినూత్నమైన కార్యక్రమం చేపట్టడం అభినందనీయం అన్నారు. వేసవి లో నీటి ఎద్దడి ఏర్పడిన సమయంలో మనుషుల దాహార్తి కోసమే కాదు పశువుల దాహార్తి గురించి కూడా ఆలోచించిన మంచి మనసున్న ప్రభుత్వం కూటమి ప్రభుత్వం అని అన్నారు. మానవజాతికి సంపాదన అందించే పశు సంపదను మనం కాపాడుకోవాలని ఈ సందర్భంగా తెలిపారు.. మూగజీవాళ్ల గురించి గతంలో ఎవరు ఆలోచించని విధంగా చేపట్టిన కార్యక్రమంగా అభివర్ణించారు. నీటి ఎద్దడి తలెత్తున సమయంలో పశువులకు గ్రామాల్లోనే నీటిని సమకూర్చడం మంచి ఆలోచనగా పేర్కొన్నారు. ఆవులు, మేకలు, గొర్రెలు ఇలాంటి పశు సంపద వేసవికాలంలో నీరు ఎక్కడ దొరుకుతుందా అని అలమటించే రోజులు చూస్తున్నామన్నారు. ఈ క్రమంలో తూర్పుగోదావరి జిల్లా పెరవల్లి మండలంలోని పెరవల్లి గ్రామంలో కార్యక్రమం ప్రారంభించడం ఆనందంగా ఉందన్నారు. జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి మాట్లాడుతూ, వెటర్నరీ విభాగం / పశువైద్య శాఖ నుంచి వొచ్చిన ప్రతిపాదనలను అనుసరించి జిల్లా వ్యాప్తంగా 157 గ్రామాలలో పశువుల నీటి తొట్టెల నిర్మాణం చేపట్టడం జరిగిందన్నారు. ఇందు కోసం ఉపాధిహామీ పథకం కింద రూ.50 లక్షల 24 వేల రూపాయల వ్యయంతో మంగళవారం పనులను ప్రారంభించచడం జరిగిందన్నారు. ఈ పనులను ఏప్రియల్ 10 వ తేదినాటికి పూర్తి చేయనున్నట్లు తెలిపారు. మండలాలు వారిగా చేపడుతున్న నీటి తొట్టెల నిర్మాణం కోసం చాగల్లు-10 , దేవరపల్లి-10 , గోపాలపురం-4, కొవ్వూరు -8 , నల్లజర్ల - 5 , రాజానగరం -44 , రంగంపేట-15 , పెరవలి -18 , తాళ్లపూడి -5 నిడదవోలు -23 , ఉండ్రాజవరం -15 చొప్పున నీటి తొట్టెల నిర్మాణం చేపట్టడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో డ్వామా పిడి ఎమ్ నాగమల్లేశ్వర రావు, పిడి డీఆర్డిఏ ఎన్ వి వి ఎస్ మూర్తి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# పేదల సామాజిక భద్రతే ప్రభుత్వ లక్ష్యం

- **ఎన్టీఆర్ భరోసాతో పేదలకు ఆర్థిక స్వావలంబన**
- **పేదల సేవే పరమావధిగా ఇంటివద్దే పెన్షన్ల పంపిణీ**
- **జిల్లా ప్రత్యేక అధికారి జి.జయలక్ష్మి**





విజయవాడ ఏప్రిల్ ఒకటి మనం ప్రతినిధి పేదల సామాజిక భద్రతే ప్రభుత్వ లక్ష్యమని.. ఎన్టీఆర్ భరోసాతో నిరుపేదలకు ఆర్థిక స్వావలంబన కల్పిస్తోందని, పేదల సేవే పరమావధి అన్న స్ఫూర్తితో లబ్ధిదారులకు ఇంటివద్దే పెన్షన్ల పంపిణీ చేస్తున్నట్లు సీసీఎల్ఏ, జిల్లా ప్రత్యేక అధికారి జి.జయలక్ష్మి తెలిపారు.సామాజిక పెన్షన్ల పంపిణీ కార్యక్రమం పరిశీలనలో భాగంగా మంగళవారం జిల్లా ప్రత్యేక అధికారి జి.జయలక్ష్మి విజయవాడ రూరల్, గొల్లపూడి రెండో సచివాలయం పరిధిలో పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. పెన్షన్ల పంపిణీ సిబ్బంది ఇంటింటికి వెళ్లి పెన్షన్లు అందిస్తున్న తీరును పరిశీలించారు. వివిధ కేటగిరీల లబ్ధిదారులు పెదపూడి అనిల్ కుమార్, ఎం.గుణశేఖర్, ఏపూరి మురళి, కోపూరి సంధ్యారాణి, మందా బ్యూలాకు పెన్షన్ మొత్తాన్ని పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ప్రత్యేక అధికారి జయలక్ష్మి మాట్లాడుతూ జిల్లాలో ఉదయం ఏడు గంటలకు పంపిణీని ప్రారంభించి, 2,28,813 పెన్షన్లకు దాదాపు రూ. 98.11 కోట్లు పంపిణీ చేయడం జరుగుతుందని.. క్షేత్రస్థాయిలో అధికారులు సమన్వయంతో పనిచేసి ఇళ్ల వద్ద పెన్షన్ల పంపిణీ సజావుగా సాగేలా చూస్తున్నట్లు తెలిపారు. మండల ప్రత్యేక అధికారులు, ఎంపీడీవోలు, మునిసిపల్ కమిషనర్లు నిరంతరం ప్రక్రియను పర్యవేక్షిస్తున్నారని.. ఎక్కడా ఎలాంటి ఇబ్బంది లేకుండా లబ్ధిదారులకు ఇంటివద్దే పెన్షన్ మొత్తాన్ని అందించేలా చూస్తున్నట్లు తెలిపారు. మొదటిరోజే పూర్తిస్థాయిలో పెన్షన్ల పంపిణీకి కృషిచేయాలని ఆదేశించారు.కార్యక్రమంలో డీఆర్డీఏ పీడీ ఏఎన్వీ నాంచారరావు, డీఎల్డీవో నిర్మల, ఎమ్మార్వో సుగుణ, ఎంపీడీవో మురళీకృష్ణ, ఈవోపీఆర్డీ దుర్గాప్రసాద్, పంచాయతీకార్యదర్శి ఎం.స్వరూపారాణి తదితరులు పాల్గొన్నారు.

# మూగజీవాలకు తాగునీటికి ఇబ్బంది లేకుండా చర్యలు

**- గ్రామాల్లో యుద్ధప్రాతిపదికన నీటి తొట్టెల ఏర్పాటు**

**- ఉపాధి హామీ పథకం అనుసంధానంతో నిర్మాణం**

**- కలెక్టర్ డా. జి.లక్ష్మీశ, శాసనసభ్యులు తంగిరాల సౌమ్య**





నందిగామ ఏప్రిల్ ఒకటి మనం ప్రతినిధి వేసవి ఎండల దృష్ట్యా మూగజీవాలకు తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని.. ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా యుద్ధప్రాతిపదికన నీటి తొట్టెలు ఏర్పాటు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ, ప్రభుత్వ విప్, స్థానిక శాసనసభ్యులు తంగిరాల సౌమ్య తెలిపారు. కలెక్టర్ లక్ష్మీశ, శాసనసభ్యులు తంగిరాల సౌమ్య మంగళవారం నందిగామ మండలం, ఐతవరం గ్రామంలో నీటి తొట్టె నిర్మాణానికి భూమి పూజ చేసి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ ఇప్పటికే జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో 48 నీటి తొట్టెలను ఏర్పాటు చేయడం జరిగిందని.. మంగళవారం మరో 143 ఆవాసాల్లో తొట్టెల నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయన్నారు. వేసవి తాగునీటి కార్యాచరణలో భాగంగా గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ముఖ్యమైన పాయింట్ల వద్ద చలివేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని.. ఇదే విధంగా పశు సంపదకు తాగునీటికి ఇబ్బంది లేకుండా మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం సహకారంతో నీటి తొట్టెలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఒక నీటి తొట్టె నిర్మాణానికి రూ. 33 వేలు మంజూరవుతుందన్నారు. జిల్లాలోని 780 ఆవాసాల్లోనూ నీటి తొట్టెల ఏర్పాటుకు స్థలాలను గుర్తించి, తక్షణమే ప్రతిపాదనలు పంపాలని అధికారులను ఆదేశించారు. వేసవి నేపథ్యంలో త్వరితగతిన తొట్టెల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ లక్ష్మీశ స్పష్టం చేశారు.కార్యక్రమంలో జిల్లా పశు సంవర్థక అధికారి డా. ఎం.హనుమంతరావు, డ్వామా పీడీ ఎ.రాము, నందిగామ ఆర్డీవో కె.బాలకృష్ణ, స్థానిక అధికారులు తదితరులు పాల్గొన్నారు.